జ్ఞానివగుటకు దానిని పఠించుము. రక్షించబడుటకు దానిని నమ్మ కొనబడుము. దాని పఠనము నిజానికి లాభదాయకమైన ఆనందమును, సహాయకరమైన హెచ్చరికనై యున్నది. బైబిలుగ్రంథము యథార్థ మని, అది నమ్మతగినదని మరచిపోవద్దు సుమా!

JOSHUA GOOTAM

---

# దేవుని మార్గములు ఖచ్చితమైనవి

**(*God's ways are Absolute*)**

—జె. సి. బెయిలీ

ఈలోక రాజ్యములనన్నిటిని వాటి మహిమను నీకిచ్చెదనని అప వాది యేసుతో అనినప్పుడు ఆయన "ప్రభువైన నీ దేవునికి మ్రొక్కి ఆయనను మాత్రము సేవింపవలెను" అని జవాబిచ్చెను. ఈ విషయ ములో దేవుడు చాల ఖచ్చితముగ మాట్లాడెను: "పైన ఆకాశమందే గాని క్రింద భూమియందేగాని భూమిక్రింద నీళ్ళయందేగాని యుండు దేనిరూపము నయినను విగ్రహమునయినను నీవు చేసికొనకూడదు; వాటికి సాగిలపడకూడదు; వాటిని పూజింపకూడదు. ఏలయనగా నీ దేవుడనైన యెహోవానగు నేను రోషముగల దేవుడను; నన్ను ద్వేషించు వారి విషయములో మూడు నాలుగు తరములవరకు తండ్రుల దోషము కుమారులమీదికి రప్పించెదను" (నిర్గమ 26:4, 5). దేవుడు తాను పలికినది ఉద్దేశించి పలికినట్లు పాతనిబంధన పదేపదే మనకు సూచించుచున్నది. పాతనిబంధనలోని ఋజువుల సారాంశ మంతయు యిది: దేవుడు విగ్రహారాధనను ద్వేషించుచున్నాడు.

పరుల మార్గములు అసత్యమని తన మార్గమే సత్యమని యేసు చెప్పుచున్నాడు. "ఇరుకుద్వారమున ప్రవేశించుడి; నాశనమునకు పోవు

ద్వారము వెడల్పును, ఆదారి విశాలమునై యున్నది, దానిద్వారా ప్రవేశించువారు అనేకులు. జీవమునకుపోవు ద్వారము ఇరుకును ఆ దారి సంకుచితమునై యున్నది, దానిని కనుగొనువారు కొందరే" (మత్తయి 7 : 13, 14). మరల ఆయన ఇట్లనుచున్నాడు : ఆయన మాటలు విని వాటి చొప్పున చేయు ప్రతివాడును బుద్ధిమంతుడు. అయితే ఆయన మాటలు వినియు వాటిచొప్పున చేయనివాడు బుద్ధిహీనుడగును (మత్తయి 7:24-27).

ఆయన మాటలను మరల విందము : "నేనే మార్గమును, సత్యమును, జీవమును; నాద్వారా నే తప్ప యెవడును తండ్రియొద్దకు రాడు" (యోహాను 14:6). "కాగా మీ పాపములలోనే యుండి మీరు చనిపోవుదురని మీతో చెప్పితిని. నేను ఆయననని మీరు విశ్వసించని యెడల మీరు మీ పాపములోనే యుండి చనిపోవుదురు" (యోహాను 8:24). "పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడి యున్నది" అని ఆయన చెప్పెను. దీనినిబట్టి ఆయన ప్రభుత్వమునకు తప్ప మరియే ఆత్మీయ ప్రభుత్వమునకు తావులేదు. మానవుల విశ్వాస ప్రమాణములకు తావులేదు. దేవుని ఖచ్చితప్రణాళికలో (Absolute Plan) డినామినేషనులకు ఏమాత్రము తావు లేదనే ముగింపు ఇందులో ఇమిడియున్నది.

మీరే రైటు, మిగిలిన వారందరు తప్పు అని మీరనుకొనుచున్నారని కొందరు అప్పుడప్పుడు నాతో అంటూ యుంటారు. అట్టివారు గ్రహించుకొనలేరు. యేసే రైటని నా విశ్వాసము. బైబిలుమాత్రమే సరియని, మిగిలినదంతయు సరికాదని నేను నమ్ముదును. దేవుని వాక్యముతో నేను ఏకీభవించ లేకపోయిన యెడల నాదే తప్పు.

క్రీస్తును ఆయన సంఘమునకున్న విషయములలో దేవుని వాక్యమునకు మానవకల్పిత సిద్ధాంతముల కున్న పోరాటము మిగిలిన

సంగతు లన్నిటికంటే హెచ్చుగా కన్పడుచున్నది. ఎఫెసీ 4:4 లో శరీర మొక్కటే యని ఆ లేఖకుడు వ్రాసెను. ఎఫెసీ 1:22, 23 లో ఆ శరీరమే సంఘము అని పరిశుద్ధాత్ముడు ప్రకటించెను. సంఘము అనేక శరీరములతో సమకూడి యున్నదనియు, వేర్వేరు డినామినేషనులు అన్నియు కలసి సంఘమై యున్నదనియు మానవులు అందురు. నీవు దేవుని ఖచ్చితమైన బోధను అంగీకరింతువా? ఒక్కటే శరీరమున్నది. ఆ శరీరమే సంఘమై యున్నది.

సంఘముద్వారా మానవులు దేవుని సదాకాలము సేవింపవలెనని దేవుడు కోరుచున్నాడు (ఎఫెసీ 3:21).

మనము ఇప్పటివరకు చూచినట్టియు చూడగల్గునట్టియు విషయాల్లో దేవుని మార్గము ఎంత ఖచ్చితమైనదో ఆయన రక్షణ మార్గముకూడ అంతే ఖచ్చితమైనది. నమ్మువానిని రక్షించుటకు సువార్త దేవునిశక్తియై యున్నది (రోమా 1 : 16). ప్రకటింపబడిన సువార్తను మనము నమ్ముదుము (మార్కు 16:15). దేవుని మనము మితము చేయలేము గాని దేవుడే తన్ను తాను మితము చేసికొనిన దానిని గుర్తించెదము.

దేవుని మార్గము ఖచ్చితమైనదని జ్ఞాపక ముంచుకొనుచు ఒక హెచ్చరికద్వారా ఈ పాఠమును ముగించుకొందము: "క్రీస్తు బోధయందు నిలిచియుండక దానిని విడిచి ముందుకుసాగు ప్రతివాడును దేవుని అంగీకరింపనివాడు; ఆబోధయందు నిలిచియుండువాడు తండ్రిని కుమారుని అంగీకరించువాడు" (2 యోహాను :9).

# Christian Growth

*For more FREE sermon outlines and Bible study materials online, visit https://christian-growth.com*

Christian-Growth.com offers sermon outlines, Bible studies, PowerPoint files, and gospel literature to inform and encourage Christians in all walks of life and in every part of the world. These materials are offered freely to all who wish to grow in grace and in the knowledge of our Lord and Savior Jesus Christ (2 Peter 3:18) and bear in their lives the "fruit of the Spirit" (Galatians 5:22-23).

You may use, copy, or distribute these outlines offline provided you do it free of charge. We hope you visit us often to find biblical material for your personal Bible study, sermon preparation, or Bible class. If you wish to share your faith with others on a personal basis, we have tracts on many religious topics that you might find useful.